



# మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

గురువారం 11 జూన్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2





# అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్లనే రోడ్డు ప్రమాదాలు






భానుపురి /సూర్యాపేట ప్రతినిధి.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించి జిల్లా కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి త్రివేణి ఫంక్షన్ హాల్ వరకు సూర్యాపేట పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులు, పౌరులు లతో కలిసి అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ర్యాలీ నిర్వహించడం జరిగినది, అనంతరం త్రివేణి ఫంక్షన్ హాల్ నందు పౌరులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ అవగాహన ర్యాలీ, అవగాహన సదస్సుకు జిల్లా కలక్టర్ తేజస్ నంద లాల్ పవార్, ఎస్పీ నరసింహ, హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. పౌరులతో కలసి ర్యాలీ నందు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి, జిల్లా రక్షణ గురించి మాట్లాడినట్లయితే పౌరుల రక్షణ ముఖ్యమైనది, పౌరుల భద్రత రక్షణలో పోలీసు శాఖ అనుక్షణం పని చేస్తుంది అని కలక్టర్ తెలిపినారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అనేక రకాల అవగాహన కార్యక్రమాలు, గ్రామ సభలు నిర్వహిస్తున్నాం ప్రజలను చైతన్య పరుస్తున్నాం అన్నారు. ఈరోజు కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు ఆధ్వర్యంలో ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. రోడ్డు ప్రమాదాల నివారణలో, రోడ్డు ప్రమాద మరణాలు సంభవించకుండా అధికారులు సంకల్పంతో పని చేయాలి పోలీస్, రోడ్డు ట్రాన్స్పోర్ట్, ఆర్టీసీ, ఇతర శాఖలు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాద క్షతగాత్రులను కాపాడి సహాయసహకారాలు అందిస్తే రహవీర్ గా గుర్తింపు వస్తుంది అన్నారు, రహదారి భద్రత ప్రతి ఒక్కరి భద్రత అన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ రోడ్డు భద్రత అంటే రోడ్డు పై ప్రయాణం చేసేసమాజంలో ప్రజలు, వాహనదారులు సురక్షితంగా గమ్యం చేరడం. ప్రతి సంవత్సరం కాలంలో తెలంగాణ వ్యాప్తంగా 7500 కు పైగా ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారు, మన జిల్లాలో సగటున సంవత్సరానికి 250 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. అధిక ప్రమాదాలు నిర్లక్ష్యం, అజాగ్రత్త వల్లనే సంభవిస్తున్నాయి, తప్పుడు మార్గంలో వాహనాలు నడపడం, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, మద్యం మత్తులో వాహనాలు నడపడం, పిల్లలు వాహనాలు నడపడం, రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపడం, అతివేగంగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి వీటిని నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరు జాగ్రతగా అవగాహనలో వాహనాలు నడపాలి, రోడ్లపై ప్రయాణ సమాజంలో చైతన్యం మార్పు రావాలి అన్నారు. పోలీసు శాఖ అనుక్షణం అవగాహన కల్పిస్తూ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహిస్తున్నది అన్నారు. అర్వపల్లి, మోతే, చివ్వేంల, మునగాల, తుంగతుర్తి పోలీసు స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాద సంఘటనలు వివరించారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు ఎన్ని బాధలు పడుతున్నాయి అనేది వివరించారు. డిఫెన్సిఫ్ డ్రైవింగ్ చేయాలి, అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలి అన్నారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఎక్కువ మంది హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోక పోవడం వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయారు అని గంకాలు చెప్తున్నాయి అన్నారు. విద్యాసంస్థలు ప్రారంభం అవుతున్నాయి విద్యార్థులను బస్సులు, ఇతర వాహనాలు కండిషన్ లేకుంటే సీజ్ చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు.ఆశా కార్యకర్తలకు హెల్మెట్ అందించారు, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు.పోలీసు కళాబృందం వారు పాటలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఎంవిఐ ఆదిత్య, సూర్యాపేట పట్టణ, రూరల్ సిఐ లు రాజశేఖర్, వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఆర్టీసీ ఇన్స్పెక్టర్ సైదులు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు ప్రవీణ్ కుమార్, జానయ్య, పట్టణ ఫైర్ స్టేషన్ అధికారి జానయ్య, అసిస్టెంట్ మోటార్ ట్రాన్స్పోర్ట్ అధికారి సతీష్, ఎస్ఐ లు ఏడుకొండలు, మహేందర్ నాథ్, సాయిరాం ఆర్ఎస్ఐ లు అశోక్, రాజశేఖర్, అన్వర్, షి టీమ్ సిబ్బంది, టెక్నికల్ టీం సిబ్బంది, రోడ్డు సేఫ్టీ సిబ్బంది పాల్గొన్నారు.




# డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత



భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

గంజాయి వినియోగం, సరఫరా కేసుల్లో ఉన్న నిందితులను భాగస్వామ్యం చేసి వారి ప్రవర్తనలో మార్పు రావాలని, ఆరోగ్యకరమైన జీవనం గడపాలని మొక్కలు నాటించడం జరిగినది. సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారిని అంతమొందించడమే లక్ష్యంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఈగల్ టీం నేతృత్వంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వినూత్న, ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాం అని సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు, డ్రగ్స్ వినియోగం అలవాటు ఉన్న వారిలో మార్పు కోసం సంకేతంగా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో సూర్యాపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటారు. దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రం గల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు స్థానిక ప్రభుత్వ వైద్యులు, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి సూర్యాపేట జిల్లా పోలీస్, తెలంగాణ ఈగల్ టీం పోలీసుల అధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాము అని పట్టణ డిఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువతను, ప్రజలను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత కేవలం పోలీస్ శాఖపైనే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరిపైనా ఉంది. ప్రజల్లో, ముఖ్యంగా యువతలో విస్తృత అవగాహన కల్పించేందుకే ఈ ప్రత్యేక మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం. మొక్కలు ఎలాగైతే జీవాన్ని ఇస్తాయో, డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం కూడా అంతే ముఖ్యం అని చాటిచెప్పడమే మా సంకల్పం అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దూశీ అలీ, ఆసుపత్రి వైద్యులు, ఎస్ఐ లు సాయిరాం, ఏడుకొండలు, నీలిమ, ఈగల్ టీం పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఐ శిక్షణ

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా ప్రభుత్వ పాఠశాల పిల్లలకు కూడా అత్యాధునిక సాంకేతిక అవకాశాలు దక్కాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను భవిష్యత్తు సాంకేతికత వైపు నడిపించేందుకు సూర్యాపేట జిల్లా అధికారులు డిజిటల్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్య ద్వారా విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టీ-ఫైబర్, సూపర్ టీచర్ ఎడ్యు రిఫార్మ్స్ సంస్థల సహకారంతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నెల రోజుల ఏఐ శిక్షణా కార్యక్రమం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ శిక్షణా కార్యక్రమం 2026 జూన్ 15 నుండి జూలై 11 వరకు నెల రోజుల పాటు కొనసాగనుంది. మొదటి విడతగా జిల్లాలోని నాలుగు పాఠశాలల్లో దీనిని నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో రాణించడానికి ఏఐ అక్షరాస్యత ఎంతో కీలకమని, ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి భారతదేశ డిజిటల్ పరివర్తన ప్రయాణంలో వారిని భాగస్వాములను చేస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎమర్జింగ్ టెక్నాలజీస్ మరియు డిజిటల్ సాధనాలను బాధ్యతాయుతంగా ఎలా వాడుకోవాలో నేర్పడం ద్వారా వారి ఉపాధి అవకాశాలను మెరుగయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.

**-ఫైలెట్ ప్రాజెక్టు గా సూర్యాపేట**

ఈ ఫైలట్ ప్రాజెక్ట్ ద్వారా సూర్యాపేట జిల్లాలోని వందలాది మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు




నేరుగా లబ్ధి పొందనున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అయితే, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో కూడా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను విస్తరించడానికి ఇదొక రోల్ మోడల్‌గా నిలుస్తుందని విద్యాశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి అశోక్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ గఫ్ఫార్, టీ-ఫైబర్, సూపర్ టీచర్ ఎడ్యు రిఫార్మ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ రిజర్వాయర్‌కు మరో రూ.200 కోట్లు మంజూరు చేస్తాం

భానుపురి /నిజామాబాద్



కాంగ్రెస్ పాలనలో నిర్మించిన ప్రాజెక్టులు పటిష్టంగా నిలబడ్డాయని, కానీ బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి హయాంలోనే కూలిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన ఆయన జాకోరా, చందూర్ ఎత్తిపోతలను ప్రారంభించి, సిద్ధాపూర్ రిజర్వాయర్‌ను పరిశీలించారు. సిద్ధాపూర్ రిజర్వాయర్‌కు మరో రూ.200 కోట్లు మంజూరు చేస్తామని, నిజాంసాగర్ ప్రాజెక్టులో పూడికతీత పనులు చేపడతామని, కాలువలను సౌర విద్యుత్ ఉత్పత్తికి వినియోగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వాన నీటి సంరక్షణ కోసం ఇంకుడుగుంతల నిర్మాణం చేయాలి

భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి వార్డులో కూడా ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయడానికి కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక 46వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంతమందికి పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల కోసం చాలామంది ఎదురుచూ స్తున్నారని,సొంత స్థలం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా వార్డు మహిళలకి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు కూడా ఇంటి ముందు ఇంకుడు గుంతల నిర్మాణం చేసుకోవడం ద్వారా వాననీటిని సంరక్షణ చేయాలని లేనట్లయితే భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. ఈ ఎండాకాలం చాలామంది ఇంట్లో భూగర్భ జలాలు ఇంకిపోయి, బోర్ వెల్స్ లో నీరు రాక ఇబ్బందులు పడినారని ఇటువంటి ఇబ్బందులు రాకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కూడా ఇంటిముందు ఇంకుడు గుంతల నిర్మాణం చేయాలని అన్నారు. వేసవిలో ప్రజలు తట్టుకోలేని ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని, ప్రతి ఒక్కరు కూడా చెట్లు పెంచడం ద్వారా అదిక ఉష్ణోగ్రతలు తగ్గించవచ్చని




అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, మేనేజర్ బుచ్చిబాబు, టిఎంసి శ్వేత, 33 వార్డ్ కౌన్సిలర్ నాగుల వాసు, 46 వార్డు ఇన్చార్జ్ దంతాల సాయి నవీన్, జూనియర్ అసిస్టెంట్ గౌసుద్దిన్, వార్డు అధికారి రాజేశ్వరి, సి ఓ ఉమారాణి,రోజా,జవాను ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం: నివేదిత లక్షాధి

భానుపురి /సూర్యాపేట టౌన్



అర్హులైన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటు న్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 44వ వార్డు అంజలి స్కూల్‌లో స్థానిక కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదేశానుసారం పనిచేస్తామన్నారు. మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహిళలు కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ అంజలి, రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, బందు శ్రీధర్, బందు వీరయ్య, రంగు దిలీప్, మధుకర్ రెడ్డి, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా సామిల్, టింబర్ డిపో అసోసియేషన్‌కు నూతన కమిటీ ఎన్నిక



భానుపురి /సూర్యాపేట టౌన్

ది సూర్యాపేట జిల్లా సామిల్, టింబర్ డిపో అసోసియేషన్ నూతన కమిటీని రాష్ట్ర నాయకులు అనిల్, గుడిపాటి కిరణ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా తౌడోజు సలేంద్ర చారి, ప్రధాన కార్యదర్శిగా నరసింహ చారి, జిల్లా కోశాధికారిగా బౌరోజు ఉపేంద్ర చారి ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. టింబర్, సామిల్ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పనిచేస్తామని, సభ్యుల హక్కుల పరిరక్షణకు ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. సంఘం బలోపేతానికి ప్రతి సభ్యుడి సహకారం అవసరమని, ప్రభుత్వ దృష్టికి రంగ సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్వతం నాగచారి, ఉపేంద్ర చారి, కల్లూరి మురళీకృష్ణ, లింగయ్య, కల్లూరి వేణు, బాలకృష్ణ, శంకర్, శివ, కృష్ణ ఉపేంద్ర చారి, పమ్మి నాగ, ఉపేంద్ర చారి, రవీంద్ర చారి, రామమూర్తి ,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ విభాగం ఉపాధ్యక్షులుగా బొమ్మిడి లక్ష్మినారాయణ

భానుపురి /హైదరాబాద్



సూర్యాపేట పట్టణానికి చెందిన బొమ్మిడి లక్ష్మినారాయణ తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాజకీయ విభాగం ఉపాధ్యక్షులుగా నియామకమయ్యారు. ఈ మేరకు హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. వీరు గతంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బొమ్మిడి లక్ష్మినారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకముతో నియమించిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కు ధన్యవాదాలు తెలిపారు. వీరి నియామకం పట్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు బచ్చు పురుషోత్తంతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా చలసాని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు











-భారి కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్న జర్నలిస్టులు

భానుపురి/సూర్యాపేట టౌన్

టియుడబ్ల్యూ జె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యాపేట జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ చలసాని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను సూర్యాపేట పట్టణంలోనిఆర్కే టవర్స్ వద్ద ఘనంగా నిర్వహించారు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చలసాని శ్రీనివాసరావును మీడియా ప్రతినిధులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా లో టియుడబ్ల్యూ జె ఐజెయు అతిపెద్ద యూనియన్ అని, జర్నలిస్టు ల సమస్యల పరిష్కారానికి పోరాడే అసలైన యూనియన్ అని అన్నారు. జిల్లా లో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చాలా వేగంగా జరుగుతుందని, కొత్తగా పెద్ద సంఖ్యలో సభ్యులు జాయిన్ అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ్, ఎలక్ట్రానిక్ ప్రతినిధులు రశీద్, బిగ్ టివి రామకృష్ణ, హెచ్ఎంటీవీ నాగరాజు, లింగాల సాయి, సురేందర్, మధు, జహీర్, ప్రింట్ మీడియా ప్రతినిధులు కందుల నాగరాజు, శిగ సురేష్ గౌడ్, మెట్రో నర్సయ్య, సుంకర బోయిన వెంకటయ్య, తండు నాగేందర్, వల్లపట్ల రవి, కొండ్లె కృష్ణయ్య, తండు వెంకన్న, కందుకూరి యాదగిరి, మామిడి శంకర్, దుస్సా చంద్రశేఖర్ , దుర్గం బాలు, రామచంద్ర రాజు, పోలోజు సందీప్, మధు తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి 45 రోజుల జైలు శిక్ష

భానుపురి/ చివ్వెంల



బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన ఓ వ్యక్తికి 45 రోజుల జైలు శిక్ష విధించినట్లు చివ్వెంల ఎస్సై మహేశ్వర్ తెలిపారు. మండలంలోని దూరాజ్‌పల్లి గ్రామానికి చెందిన రాపాణి శ్రీను గతంలో జరిగిన కొట్లాట కేసులో నిందితుడిగా ఉండగా, అతడిని 2025 నవంబర్ 4న మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (తహసీల్దార్) ఎదుట సత్ప్రవర్తనకు సంబంధించి బైండోవర్ చేసినట్లు చెప్పారు. అయితే బైండోవర్ అమల్లో ఉండగానే అతడు మరో కేసులో పాల్గొని నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించినట్లు తెలిపారు. దీంతో బుధవారం అతడిని తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా, బైండోవర్ నిబంధనల ఉల్లంఘనకు రూ.3 లక్షల జరిమానా విధించారు. జరిమానా మొత్తాన్ని చెల్లించకపోవడంతో తహసీల్దార్ ఉత్తర్వుల మేరకు అతడికి 45 రోజుల జైలు శిక్ష విధించి జైలుకు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. బైండోవర్ చేయబడిన వ్యక్తులంతా సత్ప్రవర్తనతో ఉండాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై మహేశ్వర్ హెచ్చరించారు.

## నేడు విద్యుత్ కు అంతరాయం

భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట టౌన్-1 పరిధిలో విద్యుత్ మరమ్మత్తు పనుల కారణంగా గురువారం (జూన్ 11) ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ అధికారులు తెలిపారు. బ్రాహ్మణ కళ్యాణ మండపం సమీపం, రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిసరాలు, రాజధాని టీ స్టాల్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని సూర్యాపేట టౌన్-1 ఏఈ విజ్ఞప్తి చేశారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం

-మాదకద్రవ్యాల అనర్థాల పట్ల అవగాహన కోసం పోలీసు వినూత్న కార్యక్రమం.
-డ్రగ్స్ నిర్మూలనకై అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటిన హుజూర్నగర్ పోలీస్.
-ఎస్సై చలికంటి నరేష్

భానుపురి/హుజూర్నగర్



సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారిని అంతమొంది ంచడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ ఈగల్ టీం నేతృత్వంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వినూత్న, ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు సంకేతంగా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో సూర్యాపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటారు. దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు హుజూర్నగర్ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు స్థానిక ప్రభుత్వ వైద్యులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్ మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి పోలీస్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాము అని ఎస్ఐ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువతను, ప్రజలను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత కేవలం పోలీస్ శాఖపైనే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరిపైనా ఉంది. ప్రజల్లో, ముఖ్యంగా యువతలో విస్తృత అవగాహన కల్పించేందుకే ఈ ప్రత్యేక మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం. మొక్కలు ఎలాగైతే జీవాన్ని ఇస్తాయో, డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం కూడా అంతే ముఖ్యం అని చాటిచెప్పడమే మా సంకల్పం, మొక్కలు నాటే ఈ వినూత్న కార్యక్రమం ద్వారా డ్రగ్స్ నిర్మూలనకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, అధికారులు కలిసికట్టుగా పోరాడాలని సూర్యాపేట పోలీస్ పిలుపునిచ్చింది అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నాం







-ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మామిడి వెంకన్న

భానుపురి/పెన్‌పహాడ్

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మామిడి వెంకన్న తెలిపారు. బుధవారం మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం సందర్భంగా ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. అధిక ఫీజులు చెల్లించి ప్రైవేట్ పాఠశాలల్లో చదివించడం కంటే, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా నాణ్యమైన విద్య అందుబాటులో ఉందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫారాలు తదితర సౌకర్యాలను కల్పిస్తోందని పేర్కొన్నారు. అర్హత కలిగిన, విద్యావంతులైన ఉపాధ్యాయుల ద్వారా బోధన జరుగుతోందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తే వారి విద్యాభ్యాసానికి తాము పూర్తి భరోసా ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. కళ్యాణి, విజయకుమారి, వై. ఎంకన్న, విప్లవ్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి జానీ వర్మ, విద్యార్థుల తల్లిదండ్రులు గద్దల నాగయ్య, వార్డు సభ్యుడు, ఆర్ఎంపీ డాక్టర్ పుట్ట సురేష్, సైదులు, అంగన్‌వాడీ ఆయాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.